# ప్యాకేజీలకు అమ్ముడు పోయిన వారిని తరిమికొట్టాలి



కొర్రెములలో జరిగిన మండల బూత్ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి



సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు, మహిళలు

**మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్‌పై మంత్రి ఆగ్రహం**

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 25:** ప్యాకేజీలకు అమ్ముడుపోయిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డిని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మండల పరిధి కొర్రెములలోని సీబీజీ కన్వెన్షన్‌లో బుధవారం జరిగిన మండల బూత్ కమిటీల సమావేశంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ టికెట్‌తో ఎమ్మెల్యేగా గెలిచిన సుధీర్‌రెడ్డి అభివృద్ధిని విస్మరించి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారారని అన్నారు. నేను చేసిన అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నాడని విమర్శించారు.పిల్లికి బిచ్చం వేయని వజ్రేశ్ యాదవ్ ప్రజల గుర్తింపు పొందలేడని చెప్పారు. నియోజకవర్గంలో 430 మందికి బీఫాంలు ఇచ్చి ప్రజా ప్రతినిధులుగా గెలిపించినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల్లో ఒక్క గ్యారెంటీలను కూడా అమలు చేయలేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ భద్రారెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ గెలుపులో
# యువత కీలకపాత్ర పోషించాలి



బోడుప్పల్ బీఆర్‌ఎస్ యూత్ డివిజన్ అధ్యక్షులతో సమావేశంలో పాల్గొన్న పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి

**బోడుప్పల్, అక్టోబర్25:** బీఆర్‌ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయం చేకూర్చడంలో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని బోడుప్పల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో 28డివిజన్ల పరిధిలోని యూత్ ప్రెసిడెంట్లు, యూత్ విభాగంతో ఏర్పాటు చేసిన సమావేశంలో యువతకు ఆయన దిశానిర్దేశం చేశారు. తొమ్మిదిన్నరేండ్ల కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, యువనాయకులు విజయ్, కీర్తన్‌రెడ్డి, రాజు, కుమార్, శ్రీనివాస్‌గుప్త, శ్రీకాంత్, యోగేశ్, అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీల ఏర్పాటు



రాజబొల్లారంలో మ్యానిఫెస్టో పత్రాలను విడుదల చేస్తున్న బూత్ కమిటీ సభ్యులు

**మేడ్చల్ రూరల్, అక్టోబర్ 25:** అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి భారీ మెజార్టీ లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ కోరారు. మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం, పూడూర్ గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పూడూర్ గ్రామ సర్పంచ్ బాబు యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు రాజమల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రఘు, ఉప సర్పంచ్‌లు నారాయణ, వెంకటేశ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ గెలుపు పక్కా..



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ బూత్ కమిటీ సభ్యుల సమావేశం

**మేడ్చల్ రూరల్, అక్టోబర్ 25:** సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని విజయపథంలో నడిపించడానికి ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సంజీవ గౌడ్ కోరారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్‌ఎస్ బూత్ కమిటీ సభ్యులతో బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి విజయం పక్కా అని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్‌ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు తుర్కపల్లిలో రక్తదాన శిబిరం

**శామీర్‌పేట, అక్టోబర్ 25:** రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని డియర్‌వన్ నియర్‌వన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు కొండల్‌రెడ్డి కోరారు. తలసేమియా బాధితుల సౌకర్యార్థం ఈనెల 27న శామీర్‌పేట మండలం తుర్కపల్లి పంచాయతీ ఆవరణలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు.

# పని చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలి



పీర్జాదిగూడ ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

- విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్
- పీర్జాదిగూడలో సీనియర్ సిటిజన్ ఆశీర్వాద సభలో మంత్రి మల్లారెడ్డి
- మల్లారెడ్డికి సీనియర్ సిటిజన్‌ల మద్దతు

**పీర్జాదిగూడ,అక్టోబర్ 25:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న గొప్ప విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం పీర్జాదిగూడ మేడిపల్లి ఎస్వీఎం గ్రాండ్‌లో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఆశీర్వాద సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్పొరేషన్ పరిధిలోని సుమారు వెయ్యిమంది సీనియర్ సిటిజన్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా మంత్రితో పాటు మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనతో తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, ఇది చూసి కాగ్రెస్, బీజేపీ నేతలు ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. బీఆర్‌ఎస్ సర్కారు 10 సంవత్సరాల పాలనలో అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసిందననారు. సీనియర్ సిటిజన్లు అందరూ ఒక కుటుంబంలా ఉండాలని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ల ఆదరణతో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే 24 గంటల కరెంట్ ఇస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణేనని అన్నారు. అనంతరం సీనియర్ సిజిటిన్లు బీఆర్‌ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని మా మద్దతూ మంత్రిమల్లారెడ్డికే అని తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు హరిశంకరెడ్డి, అనంతరెడ్డి, యుగేంధర్‌రెడ్డి, పోచయ్య, బచ్చరాజు, రాజేశ్వరాఅంజిరెడ్డి, ప్రసన్నలక్ష్మి శ్రీధర్‌రెడ్డి, నాయకుల కృష్ణగౌడ్, బుచ్చియాదవ్, దేవేందర్‌గౌడ్, మహేశ్, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.



ఆశీర్వాద సభలో పాల్గొన్న సీనియర్ సిటిజన్లు

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**బోడుప్పల్, అక్టోబర్25:** బస్తీదవాఖానల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మేడిపల్లి కమలానగర్ బస్తీదవాఖాన, చెంగిచర్ల బస్తీదవాఖానలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవల ను ఆయన అడిగి తెలుసుకునారు. సమయపాలన పాటించాలని, డయాగ్నోస్టిక్స్ రక్తనమూనాలను, స్టాక్, రికార్డుల నిర్వహణను,ఆన్‌లైన్ పోర్టల్‌లోని అప్‌డేట్లను పరిశీలించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన

**దుండిగల్,అక్టోబర్ 25:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, శ్రీకనకదుర్గా ఆలయప్రాంగణంలో శ్రీకృతి కూచిపూడీ అకాడమికి చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యప్రదర్శణ ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. దేవి శరన్నవరాత్రి వేడుకల ముగింపును పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన నృత్యప్రదర్శణలో చిన్నారులు తమ అభినయ కౌశల్యంతో కట్టిపడేశారు. దీంతో కార్యక్రమాన్ని వీక్షించిన వారంతా చిన్నారులను అభినందించారు. నృత్య ప్రదర్శనలో చిన్నారులతో పాటు వారి గురువు లలితరమేశ్ పాల్గొన్నారు.



చిన్నారులతో లలితరమేశ్

**PUBLIC NOTICE**

The Public in general is informed that By Client **MATMARI SOBHA DEVI**, W/o Late. MATMARI NARSAN GOUD, aged about 69 years, Occupation: Housewife, R/o Plot No.180, Eshwarpuri Colony, Sainikpuri, Secunderabad, Telangane State & Others, are purchasing the Property by Executing the Registered. Sale Deed in their favor. By Virtue of Patta Pass Book No.T06100071872, Katha No.60417, & Patta Pass Book No.T06100070177, Katha No.578, Issued by M.R.0: Medchal Mandel, Medchal-Malkajgiri District.,

That the property of the said document is **Agricultural land admeasuring Ac. 0-62 Gts, in Survey Nos. 588/ఆ & 588/ఆ/ఆ/1,**

**Situated at "Ravalkole Village" Medchal Mandel, Medchal-Malkajgiri District, Telangana State.**

As such, any Person or Persons, Institution, Bank, Corporation etc. having any claims over the above said property, may submit all their relevant documents to the undersigned within Seven days (7 days) from the date of this publication of this notice, otherwise my clients will obtain the Registered Sale Deed and objection's will not be entertained thereafter and if no claims are received it shall be presumed that the property has no encumbrance.

Place: Hyderabad. Date: 25-10-2023.

**A.K. DESAI Advocate**
**EWS-79 & 80. APIIC Colony,**
**Kamalanagar, ECIL-Post,**
**Hyderabad - 500062.**
**Mob. No. 9441102365.**